


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శనివారం 24 జనవరి 2026


# అక్రమ వెంచర్లకు అండగా అధికారులు..?

## కలెక్టర్ ఆదేశాలను పట్టించుకోని అధికారులు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

వందల ఎకరాల్లో వెంచర్లుమునిదేవునిపల్లి, మల్కాపూర్, కొండాపూర్, కోనాపూర్ గ్రామాల రెవెన్యూ శివార్లలో గేటెడ్ కమ్యూనిటీ అనుమతి లేకుండా ప్రహరీ గోడల నిర్మాణం మూడేళ్లుగా వార్తలుడ ఫిర్యాదులు చర్యలు శూన్యంపత్రికల కథనాలు, జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేసినా నామమాత్రపు నోటీసులకే పరిమితం కలెక్టర్ ఆదేశించినా కదలని యంత్రాంగం మూడు నెలల క్రితం తనిఖీలు, నివేదిక ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఇప్పటికీ అమలు కాని ఆదేశాలు రైతులకు మూసిన రోడ్లు తెరవని అధికారులు రోడ్లు ఓపెన్ చేయాలని ఆదేశించినా ఒక్కచోటా అమలు లేదు అక్రమాలకు అధికారుల అండదండలే కారణమా? మండల, గ్రామ పంచాయతీ అధికారులపై

మిగతా 2 లో..

# ఘనంగా వసంత పంచమి వేడుకలు



**మిరుదొడ్డి, మేజర్ న్యూస్........**

మండల కేంద్రంలోని విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియంశ్ పాఠశాలలో శుక్రవారం రోజున వసంత పంచమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.వేదపండితులు రమేష్

మిగతా 2 లో..

## 1671 మంది మహిళలతో పాపనాశ రథసప్తమి వ్రత మహోత్సవం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి మండలం ఫసల్ వాది శివారులోని శ్రీ జ్యోతిర్ది వాస్తు విద్యాపీఠంలో ఈనెల 25వ తేదీన ఉదయం 10 గంటలకు 1671 మంది మహిళలచే శ్రీ పాపనాశ రథసప్తమి వ్రతం మహోత్సవం నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ డాక్టర్ శ్రీ మహేశ్వర శర్మ సిద్ధాంతి తెలిపారు. ఆశ్రమంలో శుక్రవారం మీడియాతో ఆయన మాట్లాడారు. 2014 సంవత్సరం నుంచి మహిళల కోసం ప్రత్యేకంగా ప్రతి సంవత్సరం వ్రతాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మహిళల్లో

మిగతా 2 లో..

## సంగారెడ్డి కలెక్టరేట్‌ను సందర్శించిన శ్రీలంక ప్రతినిధుల బృందం.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...**



2 లో..

# ఐదు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ ఫోకస్

జెండా ఎగరవేత కాయం...
ముత్తంగి లో ముఖ్య కార్యకర్తల సమావేశం...
నియోజకవర్గంలో రామ్ లక్ష్మణ్ లాంటి నాయకులు ఉన్నారు...
ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి హాజరు...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

రానున్న మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారం, గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగురవేత ఖాయమని నియోజకవర్గ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. పటాన్ చేరు నియోజకవర్గానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గానికి రామ్,లక్ష్మణ్ లాంటి ఇద్దరు నాయకులు మీకు అండగా ఉన్నారు. ఐదు మున్సిపాలిటీల పై కాంగ్రెస్ జెండా ఎగురవేత ఖాయమని ఆయన పిలుపునిచ్చారు. . కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన

మిగతా 2 లో..

# తూప్రాన్ శివాలయంలో వసంత పంచమి

**తూప్రాన్, మేజర్ న్యూస్**

తూప్రాన్ పట్టణంలోని దాక్షాయిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వసంత పంచమి శుభ సందర్భంగా స్వామివారి వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించనున్న ఈ సందర్భంగా ఉదయం మొదలుకొని సుప్రభాత సేవ, అనంతరం అమ్మవారికి మరియు స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించనున్నారు. ఉదయం లక్ష్మీ గణపతి హవనం, తదుపరి సకల దేవత మండపారాధన కార్యక్రమాలు జరగనున్నాయి.అలాగే స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12:30 గంటలకు అత్యంత వైభవంగా శ్రీ



# ఐదు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ ఫోకస్



(మొదటి పేజీ తరువాయి..)

గాని, రామ లక్ష్మణ్ లు అండగా ఉంటారు. కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకుంటామని ఈ సభ ముఖంగా తెలియజేస్తున్నానని అన్నారు. గత రెండేళ్ల కాలంలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పథకాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన పిలుపునిచ్చారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు చేసిన మోసాలను ప్రజలకు తెలిసేలా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలని ఆయన తెలిపారు.

రానున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలు కంకణ బద్ధులై మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే నాయకునికి భారీ మెజార్టీతో గెలుపుకు ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల జగ్గారెడ్డి,నీలం మధు, కాట శ్రీనివాస్ గౌడ్, గాలి అనిల్ కుమార్, పరశురాం, సుధాకర్, శశికళ యాదవ రెడ్డి,నాయకులు యువత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంగారెడ్డి కలెక్టరేట్‌ను సందర్శించిన శ్రీలంక ప్రతినిధుల బృందం.

(మొదటి పేజీ తరువాయి..)



.రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, స్థానిక పరిపాలన విధానాలపై అధ్యయనం చేసేందుకు శ్రీలంకలోని సిలోన్ వర్కర్ కాంగ్రెస్‌కు చెందిన సభ్యులు, సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌ను సందర్శించారు. భారత ప్రభుత్వ పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్వహిస్తున్న 10 రోజుల అంతర్జాతీయ శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఈ పర్యటన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శ్రీలంక ప్రతినిధుల బృందాన్ని మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో నువారా ఎలియా డిప్యూటీ మేయర్‌తో పాటు శ్రీలంకకు చెందిన 20 మంది ఎన్నికైన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.స్థానిక పరిపాలనలో సంస్థాగత సామర్థ్యాల బలోపేతం, ఉత్తమ పాలన విధానాలపై అవగాహన కల్పించడం, అలాగే భారత్‌శ్రీలంక దేశాల మధ్య పరస్పర అనుభవాల మార్పిడి ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. అధ్యయన కార్యక్రమంలో భాగంగా అంతకు ముందు శ్రీలంక ప్రతినిధులు సంగారెడ్డి జిల్లాలోని ఫల పరిశోధనా కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఆధునిక వ్యవసాయ పరిశోధనలు, సాగు పద్ధతులు, రైతుల ఆదాయం పెంపు కోసం చేపడుతున్న చర్యలపై ఫల పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు.అనంతరం జిల్లా కలెక్టర్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... స్థానిక పరిపాలన వ్యవస్థ ప్రజల జీవితాల్లో నేరుగా మార్పు తీసుకువచ్చే శక్తివంతమైన సాధనమని అన్నారు. మహిళా సాధికారత, వ్యవసాయ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ అంశాలను సమన్వయంగా అమలు చేసినప్పుడే స్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు.గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ వ్యవస్థలో వికేంద్రీకృత ప్రణాళికల అమలు, సామాజిక సేవల సమర్థవంతమైన పంపిణీలో ప్రజాప్రతినిధుల పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు రెండు దేశాల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించి, మంచి పాలనకు దోహదపడతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీలంక ప్రతినిధుల బృందంతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## తారా ప్రభుత్వ కళాశాలలో పరాక్రమ దివస్ ఉత్సవాలు.

**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు ఎన్సిసి విభాగము ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని పరాక్రమ దివస్ను నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల తెలిపినారు. భారతదేశపు గొప్ప స్వాతంత్ర్య సమరయోధులలో నేతాజీ సుభాష్ ఒకరిని స్వాతంత్ర సమరంలో అతివాదులలో ఒకరుగా పేరుపడి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసి జపాన్ వంటి ఇతర దేశాల సహాయముతో వారితో పోరాడి స్వాతంత్రము రావడానికి కారణమైన వారిలో సుభాష్ చంద్రబోస్ ఒకరని ఆయన జయంతిని పురస్కరించుకుని జనవరి 23 న పరాక్రమ్ దివస్ జరుపుకుంటామని తెలిపినారు . ఈ జాతీయ దినోత్సవం ఆయన ధైర్యం, దృఢ సంకల్పం మరియు దేశానికి చేసిన నిస్వార్థ సేవను తెలుపుతుందని అన్నారు. ఈ రోజు విద్యార్థులు మరియు యువతకు కష్టకాలంలో కూడా ధైర్యం మరియు దేశభక్తిని అనుసరించడానికి సుభాష్ చంద్రబోస్ మార్గదర్శకులని తెలిపినారు. యువత కష్ట కాలంలో సుభాష్ చంద్రబోస్ ను ఆదర్శంగా తీసుకుని దేశ సేవ చేయడానికి ముందు ఉండాలని ఇతడి ఆదర్శాలను పాటిస్తూ దేశభక్తితో యువత ముందుకు సాగినప్పుడు భారతదేశపు కీర్తి ప్రతిష్టలు ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉండడానికి అవకాశం ఉందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్ ,డాక్టర్ వాణి, వివిధ విభాగాల అధిపతులు, కళాశాల అధ్యాపక బృందము, విద్యార్థిని విద్యార్థులు, ఎన్సిసి క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ వెంచర్లకు అండగా అధికారులు..?

(మొదటి పేజీ తరువాయి..)

ఆరోపణలు బదిలీకి లేఖలుడ స్పందన శూన్యం మండల పంచాయతీ అధికారిపై నివేదిక కోరిన ప్రజాప్రతినిధులు ఇప్పటికీ పై అధికారుల స్పందన లేదు ఉదయం 11కి హాజరుడ మధ్యాహ్నం 3కే గైర్హాజరు గ్రామపంచాయతీ అధికారుల పనితీరుపై ప్రజల ఆగ్రహం ఫోన్లు ఎత్తని అధికారులు'బ్యాంకులో ఉన్నాం' అంటూ ప్రజలను తప్పించుకుంటున్న తీరుపై విమర్శలు జిల్లా స్థాయి పర్యవేక్షణ లోపమే కారణమా?నిర్లక్ష్య అధికారులను కొనసాగించడం వల్లే అక్రమాలు పెరుగుతున్నాయన్న భావన కలెక్టర్ జోక్యం చేసుకోవాలని ప్రజల డిమాండ్‌సమగ్ర విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్న గ్రామస్తులు

## 1671 మంది మహిళలతో పాపనాశ రథసప్తమి వ్రత మహోత్సవం

(మొదటి పేజీ తరువాయి..)

సంస్కారం అనబడితే కుటుంబమంతా సంతోషంగా ఉంటుందని పేర్కొన్నారు. పాపనాశ రథసప్తమి వ్రతం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో విద్యాపీఠం సభ్యులు తోపాజి అనంతకిషన్ ప్రశాంత్ సంజయ్ విఠల్ దాస్ మురళి శ్రీధర్ కృష్ణ రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు...

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



(మొదటి పేజీ తరువాయి..)

శర్మ గణపతి పూజతో పాటు మహిళలచే సామూహిక కుంకుమార్చన చేయించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసము చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సత్తు సుజాత మాట్లాడుతూ సరస్వతి మాత పుట్టిన రోజు సందర్భంగా వసంత పంచమినీ పర్వదినంగా జరుపుకుంటామని అన్నారు. సరస్వతీ మాత మూల నక్షత్రాన పుస్తకరూపంలో జన్మించిందన్నారు. స్పటిక మూల జ్ఞానానికి అర్థమని, వీణానాథం స్వచ్ఛమైన వక్తలో విహాలిస్తుంటుందని, పుస్తక జ్ఞానం అందిస్తుందని తెలిపారు. పంచేకొద్ది తరిగేది ఆస్థి, పంచేకొద్ది పెరిగేది జ్ఞానం అని తెలిపారు. జ్ఞానాన్ని ఎవరి చేత దొంగిలించబడదని, జ్ఞానాన్ని ఎంత పొందితే అంత గొప్పవారవుతారన్నారు. తిరుపతి ఆలయాలు 108 ఉండగా, సరస్వతీ ఆలయాలు నాలుగు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, సంపత్, తిరుమల రాణి,మంగ, స్వప్న , జ్యోత్స్న,వాణి తో పాటు డ్యాన్స్ మాస్టర్ నందిని మాస్టర్ తో పాటు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తూప్రాన్ శివాలయంలో వసంత పంచమి

(మొదటి పేజీ తరువాయి..)

పార్వతీ పరమేశ్వర కల్యాణ మహోత్సవం జరగనుండగా, అనంతరం భక్తుల కోసం అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వసంత పంచమి నాడు శివపార్వతుల కల్యాణానికి సంబంధించిన ఆచారాలు, ముఖ్యంగా తిలకోత్సవం ప్రారంభమవుతుందని హిందూ పురాణాలు పేర్కొంటున్నాయని వసంత పంచమి నాడు సరస్వతీ పూజతో పాటు శివపార్వతుల కల్యాణాన్ని దర్శించుకోవడం వలన కుటుంబాలలో శు భాలు, శాంతి, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం అని అన్నారుల గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, గంగుమల్ల ఎలక్షన్ రెడ్డి తోపాటు భాస్కర్ రెడ్డి, పల్లెర్ల రవీందర్ గుప్త కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే బి.అర్.ఎస్ పార్టీ ఇంచార్జి వేణుగోపాల్ రెడ్డి, శివ్వంపేట మాజీ ఎంపీపీ హరికృష్ణ, గొర్రె వెంకట్ రెడ్డి ల తోపాటు బి. అర్. ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. శివ పార్వతుల కల్యాణం నిర్వాహకులు కీర్తి కుమార్ బి అర్చన, బజారు రమేష్, సురేష్, రూపేష్, విశ్వరాజు, రవీందర్, సతీష్, చక్రవర్తి, మధు, ప్రవీణ్, మహేష్ , నగేష్, శైలేష్, నవీన్, ఆనంద్, శ్రవణ్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించిన బీఆర్ఎస్ నేతలు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి ఆదేశాల మేరకు సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు, కార్యదర్శి అధ్యక్షతన కంది, సంగారెడ్డి, కొండాపూర్ మండలాల ముఖ్య నేతలు మరియు వార్డుల ఇంచార్జ్‌లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి రాజనర్సు, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఇంచార్జ్‌లు తీసుకోవాల్సిన విధివిధానాలను నేతలకు వివరించారు. అభ్యర్థులతో సమన్వయం చేసుకొని ప్రతి వార్డులో పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. ప్రత్యేకంగా 38 వార్డుల్లో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగరేయడమే లక్ష్యంగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మనోహర్ గౌడ్, మల్ల గౌడ్, ప్రభాకర్, సర్పంచ్ కృష్ణా గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు విఠల్, చక్రపాణి, మధుసూదన్ రెడ్డి, నాయకులు పాండురంగం, మాణిక్ ప్రభూ పార్టీ నేతలు , ఇంచార్జి లు తదితరులు ఉన్నారు.

# రోడ్డు భద్రత అవగాహన సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గం మున్సిపల్ పట్టణంలోని మా ఫంక్షన్ సంగారెడ్డి జిల్లా పోలీసులు నారాయణఖేడ్ పట్టణంలో నిర్వహించిన రోడ్డు సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాంకు శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరైన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్ రఘునందన్ రావు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు మన ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాయి హెల్మెట్ ధరించడం సీట్ బెల్ట్ వాడటం ఓవర్ స్పీడ్ నివారించడం మొబైల్ ఫోన్ ఉపయోగం ఆపడం వంటి సాధారణ నియమాలు పాటిస్తే చాలామంది జీవితాలు కాపాడుకోవచ్చు అలాగే ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ట్రాఫిక్ నియమాలు పాటించి అందరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని అరైవ్ అలైవ్ - 2026 అభియాన్ లక్ష్యంగా అందరూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలి అని అలాగే పోలీస్ శాఖను అభినందిస్తూ ఇలాంటి కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా ఎక్కువ నిర్వహించాలని సూచించారు జిల్లా పోలీస్ శాఖ ఈ రకమైన అవగాహన కార్యక్రమాలతో ప్రమాదాలను తగ్గించేందుకు ప్రయత్నంలో ముందుండాలని శాసనసభ్యులు కోరారు ముఖ్యంగా యువకులు చాలా మంది రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నరూ యువకులు మద్యం తాగి వాహనాలు నడపడం మరియు ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు లైసెన్స్ ఉన్న వారికి మాత్రమే వాహనాలు నడపాలి దీనికి బాధ్యత వహించాల్సింది యువత తల్లిదండ్రులని కావున వారు కూడా వారి పిల్లలకు ఇవ్వకుండా వారిని నచ్చా చెప్పాలని ఎమ్మెల్యే తల్లిదండ్రులకు సూచించారు చివరగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి దయచేసి ఎవ్వరకూడ మద్యం తాగి మరియు లైసెన్స్ లేని డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి మీ ప్రాణాలకు మరియు ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా చూసుకుని జాగ్రత్తగా వాహనాలు నడపాలి ఎమ్మెల్యే సంజీవరెడ్డి వాహనదారులకు సూచించాడు ఈ కార్యక్రమంలో వారి వెంట నారాయణఖేడ్ డీఎస్పీ వెంకటరెడ్డి కంగ్టి సీఐ వెంకటరెడ్డి నారాయణఖేడ్ సిఐ శ్రీనివాస్ రెడ్డి నారాయణఖేల్ ఎమ్మార్వో, వివిధ ఉన్నత అధికారులు మరియు నియోజకవర్గంలోని సబ్ ఇన్స్పెక్టర్లు పోలీస్ యంత్రాంగం విద్యార్థిని విద్యార్థులు ప్రజలు నాయకులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు





# కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని జుక్కల్ శివారులో గల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఎన్సిసిఎఫ్ ఆధ్వర్యంలో మార్క్ ఫెడ్ వారి సౌజన్యంతో మరియు నిజాంపేట్ మండల పరిధిలోని బాచేపల్లి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో టీజీ ఎన్సిసిఎఫ్ ఆధ్వర్యంలో మార్క్ ఫెడ్ వారి సౌజన్యంతో ప్రభుత్వ మద్దతు ధర 8.000 రూపాయలతో కొనుగోలు చేస్తున్న సందర్భంగా కందుల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అలాగే బాచేపల్లి గ్రామంలో పర్యటనలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన శాసనసభ్యులు సంజీవరెడ్డి అక్కడున్న (ఎన్.ఎం)తో చర్చించడం జరిగింది రోగులకు మందు గోలీలు సక్రమంగా అందుతున్నాయో లేదో తెలుసుకున్నారు అలాగే ప్రతి గర్భిణీలకు కూడా నెల, నెల చెకింగ్లో చేయాలని సూచించారు వారికి కావలసిన మాత్రలు ప్రతి ఒక్కరికీ సకాలంలో అందజేయాలని సూచించారు అలాగే ఆరోగ్య కేంద్రానికి మరమత్తులకు కావలసిన సహాయాన్ని ప్రభుత్వం చేత అందిస్తానని ఎమ్మెల్యే సంజీవరెడ్డి భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారి వెంట వ్యవసాయ అధికారులు నూతన్ కుమార్, సర్పంచ్ తనయుడు శ్రీకాంత్ ఉపసర్పంచ్ వివిధ గ్రామాల నూతన సర్పంచ్లు, తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# రాయికోడ్ పాఠశాలలో జాతీయ ఓటర్ దినోత్సవం మరియు వసంత పంచమి ఘనంగా నిర్వహణ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రమైన రాయికోడ్ ఎం. పి. పి. స్ పాఠశాలలో నిర్వహించిన జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు విలువను ప్రజలకు తెలియజేయడం, జరిగింది యువతలో ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించడం లక్ష్యంగా ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ దినోత్సవంను దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకొని, ఎన్నికల ప్రక్రియలో బాధ్యతాయుతంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలియజేయడం అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడాయి. అదే విధంగా ఈ రోజు వసంత పంచమి పర్వదినం కూడా కావడంతో, జ్ఞానం, విద్య, కళలకు ప్రతీక అయిన శ్రీ సరస్వతి దేవిని భక్తిశ్రద్ధలతో పూజించారు. వసంత ఋతువు ఆరంభాన్ని సూచించే ఈ పర్వదినం విద్యార్థులలో నూతనోత్సాహాన్ని నింపుతుంది. జాతీయ ఓటర్ దినోత్సవం మరియు వసంత పంచమి ఒకే రోజున రావడం విశేషమని, జ్ఞానం మరియు బాధ్యతాయుత పౌరసత్వం కలిసి సమాజ అభివృద్ధికి దోహదపడతాయని పాఠశాల ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదవులు, సల్మా,తులసి, శ్రావణి,శోభ, మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 38 వార్డులలో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ చేస్తుంది

## - జిల్లా అధ్యక్షురాలు బొంగుల ఉమారాణి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి పట్టణంలో పార్టీ కార్యాలయంలో ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షురాలు బొంగుల ఉమారాణి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.... ఈ సందర్భంగా ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షురాలు బొంగుల ఉమారాణి మాట్లాడుతూ సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికలలో 38 వార్డులలో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ చేస్తుంది, వార్డ్ లలో అభివృద్ధిదేంగా మేము ముందుకు వెళ్తున్నాం ముఖ్యంగా నీటి సమస్య, డ్రైనేజ్, విద్యుత్ దీపాలు, ప్రజల సమస్యలు అన్నింటికీ ముందుండి మేము పనిచేస్తాం ఒక్కసారి ఆమ్ ఆద్మీ పార్టీకి అవకాశం ఇచ్చి, అభివృద్ధిలో భాగం కావాలని పిలుపునిచ్చిన ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షురాలు బొంగుల ఉమారాణి కార్యక్రమంలో సంగారెడ్డి టౌన్ ప్రెసిడెంట్ మహమ్మద్ గౌస్ పాషా, పల్లె ప్రేమ్చందర్ రిటైర్డ్ ఎస్సై 11వ పోతిరెడ్డిపల్లి, ఉషారాణి రిటైర్డ్ టీచర్, పద్మ, శోభ తదితరులు పాల్గొన్నారు...

# జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామిని సన్మానించిన మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

## చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి తరలి వెళ్లిన బొల్లారం కాంగ్రెస్ శ్రేణులు



**జిన్నారం మేజర్ న్యూస్:**
జిన్నారం,గడ్డపోతారం మున్సిపాలిటీల ఎన్నికల నేపథ్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి బొల్లారం డివిజన్ నుంచి మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు,నాయకులు జిన్నారం తరలి వెళ్లారు. స్థానిక ఎన్.ఎస్.ఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన సమావేశానికి మెదక్ జిల్లా ఇన్చార్జి , మంత్రి వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ చంద్రారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో మంత్రి వివేక్ వెంకటస్వామి, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ కాండేట్ నీలం మధు ముదిరాజును ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సమావేశంలో... మంత్రి మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుపై పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. నేతలు, కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ గత రెండేళ్ల కాలంలో ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, పథకాలను ప్రజలకు వివరించాలని పిలుపునిచ్చారు. గత పదేళ్ల కాలంలో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బి.ఆర్.ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు చేసిన ద్రోహం, మోసం, అవినీతి, అక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మూడు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా రెపరెపలాడించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్, జిల్లా ఐఎన్టియుసి ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి మాజీ కౌన్సిలర్ చంద్రయ్య, డివిజన్ కాంగ్రెస్ నాయకులు రాజ్ గోపాల్, వెంకటయ్య, చక్రపాణి, మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్, యువజన నాయకులు బషీర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

## -గ్రామ సర్పంచ్ బట్టు తిరుపతి

**సిద్దిపేటరూరల్,మేజర్ న్యూస్:**



గ్రామ ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ బట్టు తిరుపతి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రావురూకుల గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్, పాలకవర్గం ఆధ్వర్యంలో తొలి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పనుల వివరాలను గ్రామసభలో నివేదిక రూపంలో చదివి వినిపించారు. కాగా గ్రామంలో పలు అభివృద్ధి పనులపై గ్రామ ప్రజల ఆధ్వర్యంలో తీర్మానాలు తీసుకున్నారు.అలాగే గ్రామ ప్రజలు తెలిపిన పలు సమస్యలను గ్రామ పంచాయతీ కార్యదర్శి నమోదు చేసుకున్నారు.ప్రజలు తెలిపిన సమస్యలు వీలైనంత తొందరలో పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని అన్నారు. గ్రామాభివృద్ధియే లక్ష్యంగా అందరూ కలిసి సమన్వయంతో పని చేయాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోల్కొండ నాగలక్ష్మి సీతయ్య, పాలకవర్గ సభ్యులు,గ్రామస్థాయి అధికారులు,అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రద్ధ హైస్కూల్లో వసంత పంచమి వేడుకలు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**




వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలోని శ్రద్ధ హైస్కూల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ పాండు సార్ ఆధ్వర్యంలో సరస్వతి మాత పూజ, చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం, పిల్లలకి పలకలు, పెన్నులు బుక్కులు అందించారు. ఈ వసంత పంచమి పిల్లల జీవితాల్లో నూతన ఉత్సాహం, ఆనందం వెల్లివిరిగాలని ప్రిన్సిపాల్ పాండు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశం కోసం చేసిన త్యాగాలను ఎప్పటికీ మర్చిపోలేనివి ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల పరిధిలోని బాచేపల్లి గ్రామంలో శుక్రవారం భారతదేశ స్వతంత్ర సమరయోధుడు ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి 189వ జయంతి వేడుకల్లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశం కోసం చేసిన త్యాగాలు ఎప్పటికీ మర్చిపోలేనివని వారి ఆదర్శాలను అనుసరించి దేశా సేవలో అంగీకరించాలి మా ప్రాంతంలో అభివృద్ధి కార్యక్రమాలు దేశభక్తిని పెంపొందించేలా ఉండాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట గ్రామ సర్పంచ్ తనయుడు శ్రీకాంత్, మరియు ఉప సర్పంచ్, తదితర ముఖ్య నాయకులు బాచేపల్లి గ్రామ పెద్దలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పటాన్ చేరు నుంచి మేడారం జాతరకు... ప్రత్యేక లగ్జరీ సేవలు

## మేడారం జాతరకు ప్రత్యేక లగ్జరీ బస్సులు.. సౌకర్యాలతో ప్రయాణం...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు బిహెచ్ఇయల్ తదితర ప్రాంతాల నుండి మేడారం సమ్మక్క సారక్క జాతర మహోత్సవం కు ప్రత్యేక లగ్జరీ బస్సులు ఏర్పాటు, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ ప్రత్యేక సేవలు అందుబాటులోకి తీసుకొని వస్తుంది అని బీహెచ్ఈఎల్ డిపో మేనేజర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులకు శుభవార్త 26 1 2026 నుండి 31/1 2026 వరకు రాత్రి 8 గంటలకు బిహెచ్ఇఎల్ డిపో నుండి మేడారంకు సూపర్ లగ్జరీ స్పెషల్ బస్సులు నడపబడునని ఆయన తెలిపారు. భక్తులు ముందస్తు బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. నేరుగా మేడారం సమ్మక్క సారక్క జాతర చేరేలా ప్రత్యేక రూటు నిర్వహణ ఎంచుకున్నామని తెలిపారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలి.....



## జిల్లా కలెక్టర్...హైమావతి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.......**

గణతంత్ర వేడుకలను వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశించారు. శుక్రవారం రోజున ఐడిఓసి సమావేశ మందిరంలో కమిషనర్ ఆఫ్ పోలీస్ సాధన రష్మీ పెరుమాల్ తో కలిసి ఈ నెల 26 న గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కమిషనర్ పోలీస్ కార్యాలయంలో ఈనెల 26 న గణతంత్ర దినోత్సవ వేడుకలను పండగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేందుకు వివిధ శాఖలకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు కళ్ళకు కట్టేలా గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవనం, సహకార, వైద్య ఆరోగ్యం, పోలీస్, ఫైర్, ఆర్టీసీ, ఫారెస్ట్, విద్యుత్, హౌసింగ్ తదితర 12 శాఖల శకటాలు, చేనేత, ఎస్సీ, బీసీ, ఎస్టీ కార్పొరేషన్లు, సంక్షేమ శాఖ, బ్యాంకర్స్, ఇరిగేషన్, మార్కెటింగ్, లేబర్, మిషన్ భగీరథ, సాంఘిక సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖ తదితర 15 శాఖల స్టాళ్లను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని, కార్యక్రమానికి వచ్చే అతిథులకు, విద్యార్థులకు, ప్రజలకు, ఉద్యోగులకు అందరికీ ఇబ్బంది కలగకుండా షామియానా, త్రాగునీరు వసతి కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, తాత్కాలిక మూవబుల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను కమిషనర్ ఆఫ్ పోలీస్ తో కలిసి సందర్శించి పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ను గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు ముస్తాబు చేయడంపై పరిశీలించి పోలీస్ పరేడ్ నిర్వహణ, శకటాలు, సంస్కృతిక కార్యమాల ప్రదర్శన మరియు స్టాళ్లు, డయాస్ తదితర కు ఏర్పాట్ల సంభందించిన అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, అదనపు డిసిపి సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి.....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్...**




విద్యార్థులకు బోధనతో పాటు పాఠశాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కుకునూరుపల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య పేర్కొన్నారు. కుకునూరుపల్లి ఎంఆర్సిలో శుక్రవారం మండలంలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం విద్యార్థులకు అందివ్వాలని, పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలన్నారు. పనికిరాని వస్తువులన్నింటినీ తీసివేయాలన్నారు. పాఠశాలలో అమలవుతున్న ఎఫ్ఎల్ఎస్ పై ప్రత్యేక ఫోకస్ పెట్టి మూడో తరగతి విద్యార్థులను గణితం ఆంగ్లంలో నైపుణ్యం పెంపొందేలా కృషి చేయాలన్నారు. బాధ్యతగా పనులు నిర్వహిస్తే ఎలాంటి సమస్యలు ఏర్పడవని పేర్కొన్నారు. కార్యక్రమంలో సి ఆర్ పి సంతోష్ మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా వసంత పంచమి వేడుకలు......



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.......**

జిల్లా కేంద్రంలోని డి.ఎస్.ఎమ్ హైస్కూల్ ఆవరణలో శుక్రవారం రోజున వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిద్దెల యాదగిరి మాట్లాడుతూ సరస్వతి మాత పుట్టిన రోజైన వసంత పంచమి రోజున తెల్లని, చల్లని తామరలో నిలుస్తుందన్నారు. సరస్వతీ మాత మూల నక్షత్రాన పుస్తకరూపంలో జన్మించిందన్నారు. స్ఫటిక మూల జ్ఞానానికి అర్థమని, వీణానాథం స్వచ్ఛమైన వక్తలో విహాలిస్తుంటుందని, పుస్తక జ్ఞానం అందిస్తుందని తెలిపారు. పంచెకొద్ది తరిగేది ఆస్థి, పంచెకొద్ది పెరిగేది జ్ఞానం అన్నారు. జ్ఞానాన్ని ఎవరి చేత దొంగిలించబడదని, జ్ఞానాన్ని ఎంత పొందితే అంత గొప్పవారవుతారన్నారు. తిరుపతి ఆలయాలు 108 ఉండగా, సరస్వతీ ఆలయాలు నాలుగు ఉన్నాయన్నారు. మొదటిది సరస్వతీ దేవి విగ్రహం కాశ్మీర్, పాకిస్తాన్ సరిహద్దులో వైష్ణవి దేవి పేరుతో కొలువు తీరిందన్నారు. వ్యాస భగవానునిచే బాసరలో సరస్వతీ దేవి, అష్టకాల నర్సింహా రామ శర్మచే అనంతసాగర్లో, నాల్గవ ఆలయం వర్గల్ లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్పందించిన డిఎంహెచ్ఓ విచారణ జరుపుతామని వివరణ....

**కుకునూరుపల్లి మేజర్ న్యూస్**


సూర్య
www.suryaa.com
23 Jan 2026 - Page 1

సమయపాలన పాటించని డాక్టర్....

డాక్టర్ కోసం ఎదురుచూస్తున్న పేషెంట్లు....
కంపు కొడుతున్న హాస్పిటల్
ఇబ్బంది పడుతున్న రోగులు....

2 లో..

సమయపాలన పాటించని డాక్టర్ కంపు కొడుతున్న ఆసుపత్రి ఇబ్బందులు పడుతున్న రోగులు అనే శీర్షికన శుక్రవారం రోజు నేటి దినపత్రిక సూర్య వార్త ప్రచురితమైంది. కుకునూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న డాక్టర్ పర్వీన్ సమయపాలన పాటించక పేషెంట్లు సక్రమంగా చూడడం లేదంటూ, అదే విధంగా స్విపర్ సరియైన సమయానికి రాక ఆసుపత్రి శుభ్రం చేయలేకపోవడంతో కంపు కొడుతుందనీటూ వచ్చిన వార్త పాఠకులకు విధితమే. ఈ విషయమై జిల్లా వైద్యాధికారి డాక్టర్ ధనరాజ్ ను వివరణ కోరగా కుకునూరుపల్లి డాక్టర్ పర్వీన్ పై ఎంక్వయిరీ నిర్వహించి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు...

**మేజర్ న్యూస్, నంగునూరు:-**




స్వతంత్ర సమరయోధులు ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 129వ జయంతి సందర్భంగా శుక్రవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్వతంత్ర సంగ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసినటువంటి పోరాట పటిమ ఎంతో గొప్పదని చాలామందినీ దేశభక్తులుగా తయారుచేసి బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి స్వతంత్రం రావడం కోసం ఆయన కృషి ఎంతో విలువైనదని అన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దుబ్బుడు రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# 50 లక్షల నిధులతో మంజూరైన సీసీ రోడ్ల పనులనుప్రారంభించిన.. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి

**దుబ్బాక మేజర్ న్యూస్...**

దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుంపలపల్లి గ్రామములో 5వ వార్డు కు మంజూరైన 50 లక్షల నిధులతో సి సి రోడ్ల పనులను శుక్రవారం రోజున ప్రారంభించిన దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూదుంపల పల్లి లో మౌలిక వసతుల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని ప్రతి వార్డులో అవసరమైన రోడ్లు డ్రైనేజీ తాగునీరు వంటి సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఇంటర్ విద్యా కీలకం..

## నంగునూరు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శివకోటి.

**మేజర్ న్యూస్, నంగునూరు:-**




విద్యార్థులకు ఇంటర్మీడియట్ విద్య అనేది కీలక దశ అని జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శివకోటి అన్నారు. నంగునూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ తో ఏర్పాటు చేసిన సమావేశం లో మాట్లాడారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులను అందుకు సన్నద్ధం కావాలన్నారు. తల్లిదండ్రులు అధ్యాపకుల సమిష్టి భాగస్వామ్యంతోనే మంచి ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు. విద్యార్థులను టీవీలకు, మొబైల్ ఫోన్లకు దూరంగా పెట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని సూచించారు, విద్యార్థులను క్రమం తప్పకుండా కళాశాలకు హాజరయ్యే విధంగా చూడాలని తల్లిదండ్రులను కోరారు. కష్టపడి చదివితే భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు సూచించారు. జిల్లాలోనే మనోహర్ కళాశాల విద్యార్థులు మొదటి స్థానం లో నిలిచేలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జ్యోతి, బీమ్ రావు, భరత్ రాజ్, స్వామి విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

# నంగునూరులో జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ.

**మేజర్ న్యూస్, నంగునూరు:-**




ఈ నెల 25 న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నంగునూరు మండల కేంద్రంలో తహసీల్దార్ ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి మానవహారం ఏర్పాటు చేసి,ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. రాజగోపాలపేట పాలిటెక్నిక్ లో జరిగిన ఓటర్ దినోత్సవ సందర్భంగ ప్రిన్సిపల్ గోవర్ధన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ దేశి రెడ్డి,ఇన్చార్జ్ ఎంపీడీఓ మెహబూబ్ అలీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామస్వామి గౌడ్, ఆర్ ఐ లు లింగం,జయసూర్య, ఉపాధ్యాయులు, రెవెన్యూ,పంచాయతీరాజ్ అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కి ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు.....

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**



గ్రామీణ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టశీ రద్దు కోసం బిజెపి చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించడానికి శుక్రవారం రోజున జిల్లా కేంద్రానికి చేరుకున్న ఏఐసీసీ జనరల్ సెక్రటరీ సచిన్ సావత్ కు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు ఆమెను ఘనంగా స్వాగతించారు. అమరవీరుల స్థూపం వద్ద ఆమె అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం చిన్నకోడూరు కు వెళ్లి ఉపాధి హామీ మహిళాలతో మాట్లాడారు. నల్ల చట్టాలు చేస్తూ కేంద్ర ప్రభుత్వము ఉపాధి హామీ పథకం లేకుండా చేయడమే కేంద్ర ప్రభుత్వ చేస్తున్న కుట్రపై మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలకు వివరించారు . గ్రామీణ ఉపాధి హామీ పథకం అలాగే కొనసాగే విధంగా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉండాలని అన్నారు. రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఎండ గడుతూ ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన పథకాలను యధావిధిగా కొనసాగే విధంగా గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజలకు అర్థమయ్యే విధంగా రాహుల్ గాంధీ చెప్తున్నట్లు చెప్పారు. గ్రామీణ హామీ పథకం ఇలాగే కొనసాగాలని అలాగే మహాత్మా గాంధీ పేరును తొలగించద్దని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేంత వరకు ప్రజలందరినీ చైతన్యం చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై ఉందని అన్నారు. సోనియా గాంధీ , మన్మోహన్ సింగ్ తెచ్చినటువంటి పథకం నిరుపేదలకు ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. ఈ పథకాన్ని తొలగించాలని చూస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి వచ్చేంతవరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు తూముకుంట ఆంశా రెడ్డి , మీసం నాగరాజు, మార్క సతీష్ గౌడ్, డాక్టర్ సూర్య వర్మ, నాయిని నరసింహారెడ్డి, చిన్నకోడూరు మండల నాయకులు గణేష్ గౌడ్ తోపాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బోరు మోటార్ ప్రారంభం ....

**మేజర్ న్యూస్, నంగునూరు:-**



స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు నంగునూరు లోని తొమ్మిదవ వార్డు సభ్యులు ఉప సర్పంచ్ కొల శ్రీధర్ గౌడ్ తన సొంత ఖర్చులతో బోరు మోటర్ ఏర్పాటు చేశారు. స్థానిక బ్రహ్మంగారి ఆలయం ఎదురుగా ఉన్న పాత బోరు బావికి మోటర్ కాలిపోయి కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నరు. ఎన్నికల హామీలో భాగంగా ఉప సర్పంచ్ క తన సొంత ఖర్చులతో శుక్రవారం కొత్త మోటార్, స్టార్టర్ను బిగించి సర్పంచ్ సనాదుల బాలపోచయ్య తో కలిసి ప్రారంభించారు. నీటి సమస్యను పరిష్కరించినందుకు కాలనీవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, పొలసాని యాదగిరి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిరస్మరణీయులు



**మర్కుక్ మేజర్ న్యూస్:**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిరస్మరణీయులు అని మాజీ జడ్పీటీసీ రామచంద్రం అన్నారు, శుక్రవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మర్కుక్ మండలం గణేష్పల్లి చౌరస్తాలో సర్పంచ్ రామరాజు, ఉప సర్పంచ్ నర్సింలు ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి ఎంబరి రామచంద్రం,సర్పంచ్ రామరాజు, మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహానాయకుడని, ఆయన ఆదర్శాలు యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశభక్తి,త్యాగం, క్రమశిక్షణ విలువలను యువత అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలక వర్గం, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు,కనకయ్య, ఎర్రవల్లి సర్పంచ్ కవిత రాంమోహన్ రెడ్డి, అంగడి కిష్టాపూర్ సర్పంచ్ కొండల్ రెడ్డి నరసన్నపేట సర్పంచ్ ,బాలనర్సయ్య,ఉప సర్పంచ్ రామ్ రెడ్డి, చెబర్తి ఉప సర్పంచ్ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ మంజుల శ్రీరామ్, టీచర్ రామకృష్ణారెడ్డి,నాయకులు తుమ్మ కృష్ణ, బొగ్గుల రామచంద్రం, మల్లేశం,గుడాల శేఖర్,సుధాకర్, పోయిల ఆంజనేయులు, బాలకృష్ణ,యువకులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ .

**చేర్యాల మేజర్ న్యూస్ ......**

చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని స్థానిక సర్పంచ్ సర్పంచ్ మెడ బోయిన కుమార్ అన్నారు. శుక్రవారం ఈజీఎస్ నిధులతో మంజూరైన రెండు మహిళా సమాఖ్య భవనాలకు అలాగే , పది లక్షల రూపాయలతో మంజురైన హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి మహిళలు ముందుండి పనిచేయాలని సూచించారు. మహిళా సమాఖ్య భవనం నిర్మాణంతో మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోలోజు రాజబాబు,పంచాయతి కార్యదర్శి రజిత ,పాలకవర్గ సభ్యులు,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమి వేడుకలు



గజ్వేల్, మేజర్ న్యూస్ : గజ్వేల్ మండలంలోని కొడకండ్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మదునాల శ్రీనివాస్ వసంత పంచమి యొక్క విశిష్టతను, అలాగే సరస్వతీ పూజ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు సవివరంగా వివరించారు. వసంత పంచమి అంటే వసంత ఋతువు ప్రారంభాన్ని సూచించే పండగ. ఇది మాఘ మాసం శుక్లపక్ష పంచమి రోజున జరుపుకుంటాము. శుక్రవారం ప్రధానంగా విద్యా జ్ఞానం కలలకు అధినేత అయిన సరస్వతి దేవిని పూజిస్తాము. అందుకే దీనిని సరస్వతి పూజ అంటారు. సరస్వతి పూజలో పుస్తకాలు,పలకలు,కలం, వాయిద్యాలు దేవి ముందు ఉంచి పిల్లలకు అక్షరాభ్యాసం చేయిస్తారు. అలాగే వసంత పంచమి ప్రాముఖ్యత ప్రకృతి కొత్తగా చిగురిస్తుంది. పసుపు పూలు విరివిగా పూస్తాయి. పసుపు రంగామంటే జ్ఞానం,శక్తి, ఆనందం, సంపద. విద్య అనేది మన జీవితానికి వెలుగులాంటిదని, సరస్వతీ దేవి ఆశీస్సులతో విద్యార్థులు జ్ఞానం, సద్గుణాలు సంపాదించాలని ఆయన ఆకాంక్షించారు. వసంత పంచమి పండుగ కొత్త ప్రారంభాలకు ప్రతీక అని మధునాల తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ కళ్యాణితో పాటు ఉపాధ్యాయులు రహేళ్ల, కల్పనా, సాధన, సాయి ప్రియ మరియు అంగన్వాడి టీచర్ రమ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు భక్తిశ్రద్ధలతో సరస్వతీ పూజలో పాల్గొని కార్యక్రమాన్ని ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించారు.

# ఉపాధి హామీ పథకంపై కత్తెర

## - మహాత్మా గాంధీ పేరును తొలగించి ఉపాధిని కూల్చే ప్రయత్నం
## - కార్మికుల పొట్ట కొట్టే బీజేపీ కుట్ర!
## - దాచారం గ్రామంలో కాంగ్రెస్ నేతల సచిన్ సావత్ ఆగ్రహం



గజ్వేల్, మేజర్ న్యూస్ : కేంద్రంలో పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా రద్దు చేయాలనే కుట్రకు పాల్పడుతోందని కాంగ్రెస్ పార్టీ నేతలు తీవ్రంగా విమర్శించారు. మహాత్మా గాంధీ పేరును తొలగించి పథకానికి పేరు మార్చడమే కాకుండా, కేంద్రం ఇవ్వాల్సిన నిధులను తగ్గిస్తూ కార్మికుల పొట్ట కొట్టే నిర్ణయాలు తీసుకుంటోందని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఉద్యమ కార్యాచరణలో భాగంగా గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులతో విధానసభ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావత్, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి, సిద్ధిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తుంకుంట ఆంక్ష రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని "వి.బి.జి. రాంజీ" అనే పేరుతో మార్చాలనే దురుద్దేశంతో పాటు, కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇవ్వాల్సిన బాధ్యత నుంచి తప్పించుకుని రాష్ట్రాలపై భారం మోపుతోందని ఆరోపించారు. లేబర్ కోడ్లను అమలు చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తున్న బీజేపీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా చేయాలనే కుట్ర చేస్తోందని పేర్కొన్నారు.



దేశవ్యాప్తంగా గిరిజనులు, కూలీలు ఉపాధి లేక విదేశాలకు వలస వెళ్తున్న పరిస్థితుల్లో, యూపీఏ ప్రభుత్వం కామన్ మినిమమ్ ప్రోగ్రామ్?లో భాగంగా ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించిందని గుర్తు చేశారు. అలాంటి చారిత్రాత్మక పథకాన్ని రద్దు చేయాలని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నించడం ప్రజా వ్యతిరేక చర్యగా అభివర్ణించారు.ఉపాధి హామీ పథకం రద్దు అయితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కూలిపోతుందని, రైతులు, కూలీలు తీవ్రంగా నష్టపోతారని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని ఉపాధి కార్మికులు, రైతులతో సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ కుట్రలపై అవగాహన కల్పించామని తెలిపారు. ఉపాధి హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.

## పోతిరెడ్డిపల్లి లో మహిళా సమాఖ్య భవనానికి- హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ .

### - సర్పంచ్ మెడ బోయిన కుమార్



చేర్యాల మేజర్ న్యూస్ . చేర్యాల మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని స్థానిక సర్పంచ్ సర్పంచ్ మెడ బోయిన కుమార్ అన్నారు. శుక్రవారం ఈజీఎస్ నిధులతో మంజూరైన రెండు మహిళా సమాఖ్య భవనాలకు అలాగే , పది లక్షల రూపాయలతో మంజురైన హై స్కూల్ ప్రహరీ గోడ నిర్మాణానికి ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి మహిళలు ముందుండి పనిచేయాలని సూచించారు. మహిళా సమాఖ్య భవనం నిర్మాణంతో మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోలోజు రాజబాబు,పంచాయతి కార్యదర్శి రజిత ,పాలకవర్గ సభ్యులు,మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారం పై ఎమ్మెల్యే పల్లా కు వినతి



మద్దూర్/మేజర్ న్యూస్. మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, శుక్రవారం గ్రామస్తులతో కలిసి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి నీ కలసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యలు సబ్ స్టేషన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు సిసి రోడ్డు నిర్మాణం, పెద్ద చెరువు మత్తడిపై బ్రిడ్జి నిర్మాణం, చేపట్టాలని, అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవన నిర్మాణం పూర్తిస్థాయిలో నిర్మించాలని, దానితోపాటు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధి పలు సమస్యలపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు నరేష్, మైసయ్య, శ్రీనివాస్, మహేందర్, వినయ్, సతీష్, కుమార్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు.



మద్దూర్/మేజర్ న్యూస్. మండలంలోని కూటిగల్, బెక్కల్ బెక్కల్, తోర్నాల, లింగాపూర్, తదితర గ్రామాలలోని పాఠశాలల్లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షులు కాళీ రవి, ప్రధాన కార్యదర్శి బైరగోని మురళి, కిరణ్, అంజిరెడ్డి, తనని, లక్ష్మి, లతోపాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పై అవగాహన కల్పించిన.. ధర్మాజీపేట మున్సిపల్ వార్డు ఇంచార్జి..



**దుబ్బాక మేజర్ న్యూస్...**

భారత రాజ్యాంగం దేశ పౌరులకు ఇచ్చిన గొప్ప ఆయుధం ఓటు హక్కు అన్నారు. ఈనెల 25వ తేదీన జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రోజున దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట మున్సిపల్ వార్డు ఆఫీస్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మాజీపేట వార్డు ఇంచార్జ్ ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మతం జాతి కులం వర్గం భాష లేదా ఎటువంటి ఒత్తిడిలకు ప్రభావం కాకుండా ప్రతి ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేస్తామని ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశంలో స్వాతంత్రానికి పూర్వం కొన్ని ఉన్నత వర్గాలు ధనవంతులకు మాత్రమే ఓటు హక్కు ఉండేదని కానీ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 25 జనవరి 1950 నాడు భారత రాజ్యాంగంలో 21 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించడం జరిగిందని తెలిపారు. దీని గుర్తుగా 2011 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన జాతీయ ఓటర్ దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. తర్వాత ఓటు హక్కు వయసును 18 సంవత్సరాలకు సవరించి అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వనం రమేష్ వనం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన దుబ్బాక సి ఐ

**దుబ్బాక మేజర్ న్యూస్...**



దుబ్బాక మండలం నుండి ఆర్మీ పారా మిలిటరీ ఉద్యోగానికి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు దుబ్బాక సిఐ సాలెపు శ్రీనివాస్ చేతుల మీదుగా ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైనిక గ్రూప్ చైర్మన్ డాక్టర్ లోకేష్ సైనిక గ్రూప్ సోషల్ మీడియా ఇన్చార్జి రాజారెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా ఇన్చార్జి కర్ణాకర్ సిద్దిపేట జిల్లా ఇన్చార్జి మహేష్ పాల్గొన్నారు. సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ ప్రతి జిల్లాలో ఆర్మీ పారా మిలిటరీ ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తుందని సైనిక గ్రూప్ చైర్మన్ డాక్టర్ లోకేష్ తెలియజేశారు. వాట్సాప్ మాధ్యమంలో సైనిక గ్రూప్ లో 12,000 మంది అభ్యర్థులు కోచింగ్ తీసుకుంటున్నారని తెలియజేశారు. ప్రస్తుతం సైనిక గ్రూప్ నుండి 195 మంది అభ్యర్థులకు వివిధ బలగాలలో ఉద్యోగాలు సాధించాలని తెలియజేయడం జరిగిందన్నారు. డిఫెన్స్ జాబ్స్ కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు అన్ని విధాలుగా సైనిక యూత్ మోటివేషనల్ సొసైటీ సపోర్ట్ చేస్తుందని డాక్టర్ లోకేష్ తెలియజేసారు. బుక్స్ తీసుకున్న ప్రతి అభ్యర్థి తప్పకుండా ఉద్యోగం కొట్టాలని దుబ్బాక సీఐ శ్రీనివాస్ అభ్యర్థులకు తెలియజేశారు.

# కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి

## దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి...



తొగుట,..కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు,శుక్రవారం రోజున మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో చీ=+జూ నిధులతో మంజూరైన 12 లక్షల రూపాయలతో అంగన్వాడి భవనానికి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలలో మౌలిక సదుపాయాల ధ్యేయంగా ప్రతిష్టాత్మకంగా పనిచేస్తుందని అన్నారు, ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాల్లోనే దుబ్బాక నియోజకవర్గనికి 3500 ఇందిరమ్మ ఇండ్లు గ్రామాల్లో సిసి రోడ్లు, మురుగు కాలువలు, కమ్యూనిటీ హాల్స్ మంజూరు చేశామని, గత ప్రభుత్వంలో దుబ్బాక ను పాటించుకున్న పాపాన పోలేదని , కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దుబ్బాక నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు, అనంతరం వెంకట్రావు పేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు బండారి రమేష్ గౌడ్ తోపాటు పలువురికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి,గావీజ మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్),మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొంగరీ నర్సింలు,సర్పంచ్ లాచోళ్ళ రవీందర్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రాములు,సత్తయ్య,ఆత్మ కమిటీ డైరెక్టర్ ప్రవీణ్,సీనియర్ నాయకులు, మహిపాల్ రెడ్డి, శ్రీనకర్ రెడ్డి,భూపాల్ రెడ్డి,పోచయ్య,వెంకటేశం, బాల్ రెడ్డి,రాజు,తదితరులు పాల్గొన్నారు....

# ఓటు హక్కు వినియోగం పై అవగాహన....



**దుబ్బాక మేజర్ న్యూస్..**

సిద్దిపేట జిల్లా కలెక్టర్ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బిజ్జూరి రవికుమార్ డి పి అర్ ఓ/ఏ డి ఆదేశాల మేరకు శుక్రవారం రోజున దుబ్బాక మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు మల్లాయి పల్లి గ్రామం లో ఈ కార్యక్రమాన్నీ నిర్వహించిన టి ఎస్ ఎస్ దుబ్బాక టీమ్ ఆధ్వర్యంలో ఓటు హక్కు పై అవగాహన పరిసరాల పరిశుభ్రత డ్రగ్స్ నియంత్రణ ప్లాస్టిక్ నిషేధం హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సాంస్కృతిక సారథి కళాకారులచే ప్రజలకు మాట పాటల ద్వారా వివరించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమానికి దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ సిబ్బంది, 1వ వార్డు గ్రామప్రజలు మహిళలు యువకులు. కళాకారులు ఆస రామారావు టీం లీడర్ బిట్ల ఎల్లయ్య కమ్మరి నర్సయ్య తుమ్మల ఎల్లయ్య సందుర్ల శేఖర్ జినుక దేవదాసు. తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక కోర్టులో విధులు బహిష్కరించి... నిరసన తెలియజేసిన న్యాయవాదులు....

**దుబ్బాక మేజర్ న్యూస్...**



సిద్దిపేట కోర్టు ఆవరణలో గురువారం రోజున కుంచెం అశోక్ న్యాయవాది పై జరిగిన దాడికి నిరసనగా దుబ్బాక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుబ్బాక న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, వారు మాట్లాడుతూ న్యాయవాది పై జరిపిన వ్యక్తి పై చట్టపరమైన చర్యలు తీసుకుని మరెవరు వేరే న్యాయవాదులపై దాడికి పూను కోకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇలాంటివి పునరావృత్తం కాకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ న్యాయవాది చిటుకుల అశోక్ నాగరాజు భాస్కర్ రెడ్డి బైండ్ల చంద్రయ్య జెడ ఉపేందర్ కూరపాటి సంతోష్ యుగశీదర్ శ్రీనివాస్ రామచంద్ర రెడ్డి జ్ఞానేశ్వర్ రామకృష్ణ ప్రభు తదితరులు పాల్గొన్నారు,

# ఆకట్టుకున్న వసంత పంచమి వేడుకలు.......

**సిద్ధిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్........**

జిల్లా కేంద్రంలోని నేతాజీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో శుక్రవారం రోజున నిర్వహించిన వసంత పంచమి వేడుకలు పలువురిని ఆకట్టుకున్నాయి. నేతాజీ 129 వ జయంతి సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పాఠశాల కరస్పాండెంట్ సుభాష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. వేదపండితులచే చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసము చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ సరస్వతి మాత పుట్టిన రోజు సందర్భంగా వసంత పంచమినీ పర్వదినంగా జరుపుకుంటామని అన్నారు. సరస్వతీ మాత మూల నక్షత్రాన పుస్తకరూపంలో జన్మించిందన్నారు. స్పటిక మూల జ్ఞానానికి అర్థమని అన్నారు. పుస్తక జ్ఞానం అందిస్తుందని తెలిపారు. పంచెకొద్ది తరిగేది ఆస్థి, పంచెకొద్ది పెరిగేది జ్ఞానం అని తెలిపారు. జ్ఞానాన్ని ఎవరి చేత దొంగిలించబడదని, జ్ఞానాన్ని ఎంత పొందితే అంత గొప్పవారవుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటలో కత్తెర పురుగును త్వరగా గుర్తించాలి

## - మొక్కజొన్న రైతులకు తగు సూచనలు చేసిన శాస్త్రవేత్తలు
## - బుస్సాపూర్ లో రాజేంద్రనగర్ వ్యవసాయ శాస్త్రవేత్తల పర్యటన




సిద్దిపేట రూరల్ , మేజర్ న్యూస్: మొక్కజొన్న పంట సాగులో కత్తెర పురుగును త్వరితగతిన గుర్తించాలని, మొక్కజొన్న సాగు చేసిన రైతులకు కత్తెర పురుగు వ్యాప్తి పై అవగాహన కలిగి ఉండాలని రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు తెలిపారు. శుక్రవారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం ప్రధాన శాస్త్రవేత్త డా. వై. చంద్రమోహన్ ఆధ్వర్యంలో పర్యటించారు. బుస్సాపూర్ గ్రామ రైతుకు అందజేసిన చిరు సంచుల క్షేత్ర ప్రదర్శనకై గ్రామాన్ని సందర్శించి మొక్కజొన్న చిరు సంచి రకం కేఎంహెచ్ 22-1ను పరిశీలించారు. రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంటలను సందర్శించి , కత్తెర పురుగు ఆశించినట్లు గుర్తించారు. కత్తెర పురుగు నివారణకు ఇమమేక్టిన్ బెంజోయేట్ ను 80 గ్రా, వేప నూనె 1000 మి.లీ. ఒక ఎకరానికి , ఉధృతి అదికంగా క్లోరంత్రనిలిప్రోల్ ను 60 మి.లీ, వేప నూనె 1000 మి.లీ. ఒక ఎకరానికి పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొక్కజొన్న పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డా. డి. భద్రు, సీనియర్ శాస్త్రవేత్త డా. బి. మల్లయ్య, డా. డి. శ్రావని, డా. సిహెచ్. అనుష, శాస్త్రవేత్త తోర్నాల శాస్త్రవేత్త ఎ. సరిత, ఏఈవో నవ్య, బుస్సాపూర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ పోరు యువతకు స్ఫూర్తి..

## - సర్పంచ్ బైర మానస
## - ఉపాధి హామీ పనుల ప్రారంభం



బెజ్జంకి,మేజర్ న్యూస్: భారత దేశ స్వాతంత్ర్యానికి నేతాజీ సుభాష్ చంద్ర బోస్ బ్రిటిష్ వాళ్ళపై సాగించిన పోరాట పటిమ నేటి యువత కు స్ఫూర్తిదాయకమని సర్పంచ్ బైర మానస పేర్కొన్నారు.శుక్రవారం మండల పరిధిలోని దాచారంలో సర్పంచ్ మానస ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయన విగ్రహానికి పూలమాలలేసి ప్రతిజ్ఞ చేశారు.అనంతరం ఉపాధి హామీలో చేపడుతున్న రోడ్డు నిర్మాణ పనులకు సర్పంచ్ మానస శంకుస్థాపన చేశారు.ఉప సర్పంచ్ బాలనర్స్,పంచాయతీ కార్యదర్శి సురేష్,వార్డ్ సభ్యులు,కాంగ్రెస్ నాయకులు బైర సంతోష్,అంగన్వాడీ సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.

# తూప్రాన్ అంగన్వాడి ఏడవ కేంద్రంలో అక్షరాభ్యాసం పలకలు పంపిణీ



తూప్రాన్ మేజర్ న్యూస్ తూప్రాన్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఏడవ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం విద్యార్థులకు వసంత పంచమి సందర్భంగా పిల్లలకు అక్షరాభ్యాసం మరియు పలకలు పంపిణీ చేశారు అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ఏడవ అంగన్వాడి సెంటర్ టీచర్ ఇందిరా, ఆయమ్మ సుజాత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# పెన్షన్ తీసుకోకుండానే చనిపోతానేమో అనుకున్న ఎల్లమ్మ




తూప్రాన్ మేజర్ న్యూస్ తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పరిధిలో గల పదో వార్డు బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పంబండ ఎల్లమ్మ భర్త గత రెండున్నర సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించినాడు అప్పటినుంచి ఇప్పటివరకు పెన్షన్ రాలేదు విషయం తెలుసుకున్న శ్రీకాంత్ రెడ్డి గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్స రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి విషయం వివరించడంతో కొద్దిరోజుల వ్యవధిలో పెన్షన్ మంజూరు ఆయన అనంతరం శుక్రవారం పెన్షన్ డబ్బులు తీసుకొని పెన్షన్ చూస్తానో లేదో అనుకున్న అని కన్నీటి పర్యంతం అయింది పెన్షన్ తీసుకున్న ఆనందంతో శ్రీకాంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేసింది ఎల్లమ్మకు పెన్షన్ మంజూరు చేయించి శుక్రవారం పెన్షన్ డబ్బులు 2000 అందజేసినందుకు గ్రామ ప్రజలు శ్రీకాంత్ రెడ్డిని అభినందించారు,

# తూప్రాన్ శివాలయంలో వసంత పంచమి

## - అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం మహోత్సవం




తూప్రాన్, మేజర్ న్యూస్ తూప్రాన్ పట్టణంలోని దాక్షాయిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో వసంత పంచమి శుభ సందర్భంగా స్వామివారి వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించనున్న ఈ సందర్భంగా ఉదయం మొదలుకొని సుప్రభాత సేవ, అనంతరం అమ్మవారికి మరియు స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అలంకరణలు నిర్వహించనున్నారు. ఉదయం లక్ష్మీ గణపతి హవనం, తదుపరి సకల దేవత మండపారాధన కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12:30 గంటలకు అత్యంత వైభవంగా శ్రీ పార్వతీ పరమేశ్వర కల్యాణ మహోత్సవం జరగనుండగా, అనంతరం భక్తుల కోసం అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వసంత పంచమి నాడు శివ--పార్వతుల కల్యాణానికి సంబంధించిన ఆచారాలు, ముఖ్యంగా తిలకోత్సవం ప్రారంభమవుతుందని హిందూ పురాణాలు పేర్కొంటున్నాయని వసంత పంచమి నాడు సరస్వతీ పూజతో పాటు శివ--పార్వతుల కల్యాణాన్ని దర్శించుకోవడం వలన కుటుంబాలలో శుభాలు, శాంతి, ఐశ్వర్యం కలుగుతాయని భక్తుల విశ్వాసం అని అన్నారు. ఈ శివ పార్వతుల కల్యాణం లో ముఖ్య అతిథిగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి, గంగుమల్ల ఎలక్షన్ రెడ్డి తోపాటు భాస్కర్ రెడ్డి, పల్లెర్ల రవీందర్ గుప్త కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే బి.అర్.ఎస్ పార్టీ ఇంచార్జి వేణుగోపాల్ రెడ్డి, శివ్వంపేట మాజీ ఎంపీపీ హరికృష్ణ, గొర్రె వెంకట్ రెడ్డి ల తోపాటు బి. అర్. ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. శివ పార్వతుల కల్యాణం నిర్వాహకులు కీర్తి కుమార్ బి అర్చన, బజారు రమేష్, సురేష్, రూపేష్, విశ్వరాజు, రవీందర్, సతీష్, చక్రవర్తి, మధు, ప్రవీణ్, మహేష్ , నగేష్, శైలేష్, నవీన్, ఆనంద్, శ్రవణ్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

## - చేర్యాల మండల విద్యాధికారి బి.నరేందర్,సర్పంచ్ మెడబోయిన కుమార్



చేర్యాల /మేజర్ న్యూస్ సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఘనంగా, కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా అక్షరాభ్యాసం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా చేర్యాల మండల విద్యాధికారి బి.నరేందర్, గ్రామ సర్పంచ్ మెడబోయిన కుమార్ ,ఇరువురు హాజరై సరస్వతి విగ్రహానికి పూలమాలవేసి కొబ్బరికాయ కొట్టారు. అనంతరం ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు . సరస్వతి దేవి జన్మదినం సందర్భంగా చిన్నారులకు తల్లిదండ్రులకు వసంత పంచమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి,గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సర్కారు పాఠశాలలో సౌకర్యాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి .నరేందర్, సర్పంచ్ మెడబోయిన కుమార్,ఉప సర్పంచ్ పోలోజు రాజబాబు, పాలక వర్గం సభ్యులు ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి పల్లె రజిత, కత్తుల భాస్కర్ , విద్యార్థులు , విద్యార్థుల తల్లి తండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



బెజ్జంకి,మేజర్ న్యూస్: మండల పరిధిలోని వడ్లూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ అధ్వర్యంలో శుక్రవారం వసంతి పంచమి సందర్భంగా నోటుబుక్స్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులి రమేశ్,వార్డ్ సభ్యులు,లయన్స్ క్లబ్ సభ్యులు చెన్నాడి సుధాకర్ రెడ్డి,అన్నాడి ఆనంతరెడ్డి,రాసూరి మల్లికార్జున్,పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పేటలో జాతీయ ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞ



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ : జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా పెద్ద శంకరంపేట లోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవో క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది. ఆయా శాఖల అధికారులు ప్రతిజ్ఞ చేశారు. వసంత పంచమి సందర్భంగా పేట ఎంపీడీవో రామోజీ పల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన అక్షరాభ్యాస కార్యక్రమంలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం శివాయ పల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ అధికారులు నవాజుద్దీన్. టి ఏ లు ఫీల్డ్ అసిస్టెంట్లు రైతులు తదితరులు పాల్గొన్నారు..

# కేజీబీవీ పాఠశాలను సందర్శించిన డిఈఓ



కొల్చారం సూర్య మేజర్ న్యూస్.... మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో శుక్రవారం డిఇఓ జిల్లా విద్యాధికారి విజయ కేజీబీవీ కొల్చారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని ఒకరు పాఠశాలకు హాజరు కాకపోవడం గమనించి, ఆమె గైర్హాజరు కారణాలను తెలుసుకున్నారు. అనంతరం కొడపాక గ్రామం, పాపన్నపేట మండలంలో ఉన్న ఆ విద్యార్థిని ఇంటికి వెళ్లి, ఆమె తల్లిదండ్రులతో మాట్లాడారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున హాస్టల్ కి త్వరగా పంపించి పరీక్షలకు సన్నద్ధం కావలసిందిగా తెలియజేసి తిరిగి కేజీబీవీ కొల్చారం హాస్టల్ కి విద్యార్థినితిరిగిపాఠశాలకుతీసుకురావడంజరిగిందిఏఎస్ఓనవీన్ పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్ నిజాంపేటమండల పరిధిలో కల్వకుంట గ్రామానికి చెందిన చిప్పల లక్ష్మీ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ మీనాక్షి డాక్టర్ మోహన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి శుక్రవారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు భాస్కర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు రాజేష్,మసూద్ అలీ, మోహన్ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి, జోగేలిరాజు,ముత్యాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లిగా ఏడుపాయల వన దుర్గ మాత



పాపన్నపేట మేజర్ న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గమ్మ వసంత పంచమిని పురస్కరించుకొని చదువుల వరదాయినిగా భక్తులకు దర్శనమిచ్చారు. వేకువ జామునే అమ్మవారికి ఆలయ అర్చకులు అభిషేకం, అర్చనలు నిర్వహించి సరస్వతి దేవి రూపంలో సుందరంగా అలంకరించారు. పుస్తకాలు, పెన్నులు, వీణ, వివిధ రకాల పుష్పాల అలంకరణలో అమ్మవారు శోభాయమానంగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

# సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



నిజాంపేట మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో శుక్రవారం వసంత పంచమి పురస్కరించుకొని ఫ్రెండ్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించారు.ఈ కార్యక్రమానికి ఎస రాజేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ గతంలో ఉన్నత పాఠశాలలో ఉన్నటువంటి విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేశారని. అట్టి విగ్రహ స్థానంలో మరో విగ్రహాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు మధుసూదన్, నీలం సంజీవులు,బాలరాజు, పాపిరాజు, నీలం వెంకటేష్, కమ్మరి రంజిత్,బుర్ర నవీన్, కిరణ్,నవీన్, సాయి భరత్, రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు పాల్గొన్నారు.

# కల్వకుంట లో అక్షరాభ్యాసం..



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేటమండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా మాజీ ఎంపిటిసి చింతల స్వామి ఆధ్వర్యంలో ప్రైమరీ స్కూల్లో విద్యార్థులకు పలకలను అందించి అక్షరాభ్యాస కార్యక్రమం చేపట్టారు.సకల విద్య స్వరూపిణి పరాశక్తి జ్ఞానప్రదాయని సరస్వతి దేవి కృపా కటాక్షాలు విద్యార్థులపై ఉండాలని కోరుకున్నామని తెలిపారు.మండల ప్రజలందరికీ వసంత పంచమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి,రంగ రాధా కిషన్,రాజేష్, రంగకృష్ణ, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు మాధురి దేవి,ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయ బృందం,అంగన్వాడీ టీచర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు





రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో గ్రామ సర్పంచ్ అందే కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అలాగే గ్రామ కాంగ్రెస్ నాయకులు సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు ఘన నివాళులర్పించారు. నేతాజీ ఆశయాలను కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కవిత,మాజీ ఎంపిటిసి చింతల స్వామి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు భాస్కర్ గౌడ్,రంగరాజ కిషన్,రవీందర్ రెడ్డి, రాజేష్, రంగా కృష్ణ, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి ఆహ్వాన పత్రిక



కౌడిపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ఈనెల జనవరి 24వ తేదీ నుండి 28వ తేదీ వరకు జరగబోయే శ్రీ మల్లికార్జున స్వామి జాతరకు రావలసిందిగా కౌడిపల్లి గ్రామశీ శ్రీ గోకుల్ యాదవ సంఘం సభ్యులు, బిఆర?స్ నాయకులు పోల నవీన్ కుమార్ కలసి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కి ఆహ్వాన పత్రిక తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నాడు ఇవ్వడశీ జరిగిశీది. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుంట వస్తానని తెలినట్లు సంఘం సభ్యులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి గోకుల్ యాదవ సంఘం సభ్యులు గోపాల్, కొమురయ్య, యాదయ్య, రమేష్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సేవలు చిరస్మరణీయం

## - పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి..



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర సమయంలో చేసిన సేవలు చిరస్మరణీయమని పెద్ద శంకరంపేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి అన్నారు. శుక్రవారం నేతాజీ జయంతి పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పేట ఎస? ప్రవీణ్ రెడ్డి తో పాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఆర్ వి ఎస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు గంగారెడ్డి తో పాటు పలువురు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ సమయంలో ఆజాద్ హింద ఫౌజ్ అనే సంస్థను ఏర్పాటుచేసిన ఘనత నేతాజీ కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్. నాయకులు రాజన్ గౌడ్. నరసింహాచారి హరికిషన్ ఆర్ వి ఎస్ సంస్థ అధ్యక్షుడు గంగారెడ్డి బాధ్యులు సంగమేశ్వర్ మైసయ్య నాగరాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పేట శిశు మందిర్ లో సామూహిక అక్షరాభ్యాసం



పెద్ద శంకరంపేట్. మేజర్ న్యూస్ వసంత పంచమి పర్వదినం పురస్కరించుకొని పెద్ద శంకరంపేటలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో శుక్రవారం చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. వేద బ్రాహ్మణ పండితుల మంత్రోచ్ఛారణలతో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేయడంతో పాటు పాఠశాలలో హోమం నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళలు తమ చిన్నారులతో సాంఘిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్. పాఠశాల అధ్యక్షుడు దాదిగారి గంగాధర్. ప్రధానాచార్యులు లక్ష్మీనారాయణ ఆర?స?స్ బాధ్యులు ప్రబంధకారిణి సభ్యులు ఆచార్యులు జైహింద్ రెడ్డి సీతారామారావు శ్రీనివాస్ జంగం రాఘవులు పున్నయ్య రవి వర్మ గాండ్ల సంగమేశ్వర్. అధిక సంఖ్యలో మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు..

# పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి

## – ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పేరెంట్స్ సమావేశం



రామయంపేట మేజర్ న్యూస్ : తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హిమజ్యోతి తెలిపారు.కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు పిల్లలను కళాశాలకు పంపించాలని చెప్పారు. విద్యార్థులకు కావలసిన అన్ని వసతులను కళాశాలలో కల్పించడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యా బోధన చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇంటి వద్ద సెల్ ఫోన్లు చూడకుండా జాగ్రత్త పడాలన్నారు. ఇంటర్మీడియట్ దశ ఒక కీలకమని ఆమె తెలిపారు. ప్రస్తుతం పిల్లల పట్ల తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేస్తే వారి జీవితాలు అంధకారంగా ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధతో చదువుకునే విధంగా చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. కళాశాలలో చదివి ఉన్నత ఉద్యోగాలు చేస్తున్న పూర్వ విద్యార్థులను ఈ సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శిశుమందిర్ లో వసంత పంచమి వేడుకలు

## – చిన్నారుల అక్షరాభ్యాసం



రామయంపేట,జనవరి 23 (మేజర్ న్యూస్) స్థానిక శిశుమందిర్ పాఠశాలలో శుక్రవారం చిన్నారులకు అక్షరాభ్యాసం జరిగింది. వసంత పంచమి సందర్భంగా ప్రిన్సిపాల్ కవిత పిల్లలకు అక్షరాలు దిద్దించారు. అంతకుముందు చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అంతకుముందు పాఠశాలలో హోమం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మ ఒడిలోని పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఇక్కడి శిశుమందిర్ పాఠశాలలో తమ సిబ్బంది చక్కటి బోధన తోపాటు క్రమశిక్షణ నేర్పుతున్నారన్నారు. ఇప్పటికే అశోక్ సింగల్ పాఠశాలను ఉన్నస్థ స్థాయికి తీసుకువెళ్లామన్నారు 40 మంది పిల్లల నుంచి 140కి పెంచి చక్కటి విద్య అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

# మహిళల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## – ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట మున్సిపాలిటీలో రైతు భవన్ లో మహిళల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. శుక్రవారం రామాయంపేట మండల కేంద్రంలో తహసిల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని 40 మంది లబ్ధిదారులకు (33 కళ్యాణ లక్ష్మి,7 షాదీ ముబారక్) రూ. 40,04,640 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత రావు, గజవాడ నాగరాజు, దేమే యాదగిరి. చింతల స్వామి, సర్పంచ్ ల పోరం అధ్యక్షుడు రామకృష్ణయ్య, స్రవంతి రాజేందర్ గుప్తా, ఎస్ రవి.ఎన్ పౌలు. టీ సత్యనారాయణ. వివిధ గ్రామాల సర్పంచులు, అధికారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా రోడ్డు గుంతలను పూడ్చిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులు



రేగోడు మేజర్ న్యూస్: స్వచ్ఛందంగా రోడ్డు గుంతలను పూడ్చిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులు.శుక్రవారం రేగోడు మండల పరిధిలోని ప్యారారం గ్రామానికి పోచారం నుండి ప్యారారం వరకు బీటి రోడ్డు సుమారు గత కొన్ని సంవత్సరాల క్రితం రోడ్డు నిర్మించారు.కంకర తేలిన రోడ్డుకు ఇప్పటి వరకు మరమ్మత్తులకు నోచుకోలేదు. నడక నడకప్రాయంగా మరి పలువురు వాహనదారులు ప్రమాదాలకు గురి అయిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఈ రోడ్డు గుండా ప్రజా ప్రతినిధులు ,అధికారులు రాకపోకలు చేస్తున్న ఏ ఒక్కరు పట్టించుకోకా పోవడంతో మేము సైతం అంటు స్వచ్ఛందంగా ట్రాక్టర్ యూనియన్ సభ్యులు అంబయ్య,పాండు, శివకుమార్,బుగ్గరాములు రోడ్డు పైన ఉన్న గుంతలలో మొరం వేసి అక్కడక్కడ కంకర తేలిన గుంతలకు పూడ్చారు. ఈ కార్యక్రమంలో రఘునాథ్, శ్రీను, రాజు, కుమార్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువకుడు అదృశ్యం



రేగోడు మేజర్ న్యూస్:యువకుడు అదృశ్యమైన సంఘటన రేగోడు మండల పరిధిలోని ఆర్ ఇటిక్యాల గ్రామంలో చోటు చేసుకుంది.ఎస్సై పోచయ్య కథనం ప్రకారం ..మెదక్ పట్టణానికి చెందిన దాసరి చలపతి (24) ఈ నెల 19 వ తేదీనా సుమారు ఉదయం 10 గంటలకు పందుల వ్యాపార నిమిత్తం ఆర్.ఇటిక్యాల గ్రామానికి వచ్చాడని. తిరిగి ఇంటికి రాకపోవడంతో.ఆయన కుంటుంబ సభ్యులు మరియు తెలిసిన బంధువులు, స్నేహితుల వద్ద గాలించిన ఆచూకీ తెలియక పోవడంతో ఆయన తల్లి దాసరి శంకరమ్మ 23 తేది: శుక్రవారం స్థానిక రేగోడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఓ ప్రకటనలో తెలిపారు.

# పునఃప్రారంభమైన డిఎస్టి తాండ పాఠశాల

సూర్య ఎఫెక్ట్





సూర్య

23 Jan 2026 - Page 1

గిరిజనులు అంటే చిన్న చూపా .. నిద్రవస్థ లో విద్యాశాఖ...

-ఉపాధ్యాయులు లేక మూతపడ్డ డీఎస్టి పెద్ద తండా పాఠశాల

రేగోడు మేజర్ న్యూస్:

మిగతా 2 లో..

రేగోడు మేజర్ న్యూస్: గిరిజనులు అంటే చిన్న చూపా ..నిద్రవస్థ లో విద్యాశాఖ...ఉపాధ్యాయులు లేక మూతపడ్డ డిఎస్టి పెద్ద తండా పాఠశాల అనే కథనం సూర్య దినపత్రికలో శుక్రవారం ప్రచురితమైన సంగతి పాఠకులకు తెలిసిందే సూర్య కథనానికి స్పందించిన విద్యాశాఖ అధికారులు శుక్రవారం గజ్వాడా కాంప్లెక్స్ నుండి డిఎస్టి పెద్ద తండా పాఠశాలకు ఉపాధ్యాయుని నియమించి పాఠశాలను ప్రారంభించారు. విద్యార్థుల తల్లిదండ్రులు,స్థానికులు పాఠశాల పునః ప్రారంభమై ఉపాధ్యాయుని ఏర్పాటు చేసినందుకు ఇలాంటి కథనాన్ని ప్రచురితం చేసిన సూర్య దినపత్రికకు ప్రశంసించారు.

# ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేటకు చెందిన 4 వ వార్డులోనీ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు ఫర్వీన్ సుల్తానా ఖాజాపాషా ల ఇంటిని నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. పేదవారి ఇంటికలను నిజం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో చూపించడం జరిగింది అన్నారు. లబ్ధిదారులు పర్వీన్ సుల్తానా కాజా పాషా మాట్లాడుతూ జీవితంలో మేము సొంత ఇంటిని నిర్మించుకుంటామని కలలు కూడా ఊహించలేకపోయాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మా కల నిజం కావడం చాలా సంతోషకరమన్నారు. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మరియు టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి కి మా జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు, కాంగ్రెస్ నాయకులు పిల్లోడి విశ్వనాథం,ఇందిరమ్మ కమిటీ వార్డు ఇన్చార్జిలు మోహిస్, ముస్తఫా, శరత్, సజ్జి, శంకర్ గౌడ్, కొత్త గొల్ల చంద్రశేఖర్, పట్నం సుభాష్ , గుండు రవి, అరుణ్, వీరన్న, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక అభివృద్ధికి భూసేకరణను ప్రక్రియను వేగవంతం చేయాలి

## – చెల్లించిన పరిహారం వివరాలపై పూర్తి నివేదిక ఇవ్వాలి

## – జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి కి భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న భూసేకరణ ప్రక్రియలను ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని, అలాగే భూములు ఇచ్చిన రైతులకు పరిహార అవార్డులు సకాలంలో చెల్లించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్?లోని తన చాంబర్?లో టీజీఐఐసీ ఈడీ వీరారెడ్డి తో కలిసి టీజీఐఐసీ భూసేకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పారిశ్రామిక అభివృద్ధి కోసం జిల్లాలో చేపట్టిన భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలన్నారు. ఇప్పటివరకు భూసేకరణ పూర్తైన భూముల రికార్డు మ్యాపులను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటివరకు చెల్లించిన పరిహారం వివరాలు, ఇంకా చెల్లించాల్సిన పెండింగ్ మొత్తాల వివరాలను సమగ్రంగా నివేదిక రూపంలో సమర్పించాలని సూచించారు. గతంలో కేటాయించిన నిధుల వినియోగంపై కూడా పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో టీజీఐఐసీ జోనల్ మేనేజర్ రతన్ రాథోడ్, నిమ్స్ ప్రత్యేక అధికారిణి విశాలాక్షి, సంగారెడ్డి ఆర్డీవో రాజేష్‌తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించండి

## - కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుచ్చిరాములు



సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ : రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సంగారెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బుచ్చి రాములు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో 52 లక్షల 82 వేల 498 కుటుంబాలకు గృహ జ్యోతి కింద జీరో బిల్లు ద్వారా లబ్ధి పొందుతున్నారని సంగారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుచ్చి రాములు తెలిపారు. కానీ ఈ డబ్బును రాష్ట్ర ప్రభుత్వం ప్రజల తరఫున కరెంటు సమస్య ఉన్న వారికి 3 593 కోట్ల రూపాయలు మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారుల పక్షాన విద్యుత్ సంస్థకు నేరుగా చెల్లించింది ఇది ప్రజలపై ఆర్థిక భారం తగ్గించడమే కాకుండా ప్రజా ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనం. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, ప్రజలందరూ కూడా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు అన్నిటిని గమనించి ఇందిరమ్మ ఇండ్లు గ్యాస్ సిలిండర్ కు 500 రూపాయలు ఉచిత బస్సు ప్రయాణం 2 లక్షల రూపాయల రుణమాఫీ రైతు భరోసా ఇటువంటి కార్యక్రమాలు అన్ని చేస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి అందరూ కూడా సహకరించాలని కోరుతూ నిరుపేదలైనటువంటి వారికి సన్నబియ్యం ఇవ్వడం రేషన్ కార్డు లేని వారికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగింది ప్రజాపాలన లో ఇలా ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారని తెలుసుకోవడానికి ఇది నిదర్శనం అని తెలియజేసారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బలపరచాలని ఆయన అన్నారు.

# సమతా పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

## - సామూహిక అక్షరాభ్యాసం ప్రిన్సిపాల్ దావల్ రెడ్డి




కొండాపూర్ మేజర్ న్యూస్ : విద్యకు అధిదేవత శ్రీ సరస్వతి దేవి ఆశీస్సులతో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మన్సాన్పల్లి గ్రామ పరిధిలో సమతా పాఠశాల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు చేసి, చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. విద్యాజీవితానికి శుభారంభం కావాలనే ఆకాంక్షతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దావల్ రెడ్డి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యాభిమానులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. వసంత పంచమి ప్రాధాన్యతతో పాటు విద్య విలువను వివరించగా, కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలి

## - టి.జి.ఐ.ఐ.సి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య

## సంగారెడ్డి పట్టణం లోమహాత్మా జ్యోతి బాపూలే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల అదనపు తరగతి గదుల ప్రారంభం, డైనింగ్ హాల్ శంకుస్థాపన లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య




సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ సంగారెడ్డి పట్టణంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలనే ఉద్దేశంతో రూ.22 లక్షల వ్యయంతో నిర్మించిన మూడు అదనపు తరగతి గదులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. అదేవిధంగా రూ.24 లక్షలతో నిర్మించనున్న డైనింగ్ హాల్?కు శంకుస్థాపన చేశారు.పాఠశాల భవనానికి రూ.14.5 లక్షల వ్యయంతో ప్రత్యేక మరమ్మత్తులు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా టి.జి.ఐ.ఐ.సి చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కోసం ముఖ్యమంత్రి ఏది అడిగినా కాదనకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటుఅవసరమైన అన్ని మౌలిక వసతులు అందిస్తున్నామని చెప్పారు. విద్యతోనే సామాజిక మార్పు సాధ్యమవుతుందన్నారు. విద్యార్థులు పెద్ద కలలు కనాలని, వాటిని సాధించేందుకు పట్టుదలతో చదివి భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన పోటీ భావన ఉండాలని అన్నారు. పదవ తరగతికి మాత్రమే కాకుండా అన్ని తరగతులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి తరగతిలో పది మంది విద్యార్థులతో గ్రూపులు ఏర్పాటు చేసి సబ్జెక్టులపై గ్రూప్ డిస్కషన్ నిర్వహించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో ఈ పాఠశాల నంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా పాఠశాల సైన్స్ ల్యాబ్‌కు అవసరమైన పరికరాల కొనుగోలుకు నిధులు మంజూరు చేయాలని పాఠశాల ప్రిన్సిపల్ ధనరాజ్ కోరారు. ఇందుకు లక్ష రూపాయలకు పైగా ఖర్చు అవుతుందని తెలియజేయగా, వాసవి మా ఇల్లు ఎన్జీవో ఆర్గనైజేషన్‌లి తరపున అధ్యక్షుడు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనంత తోపాజీ కిషన్ సైన్స్ ల్యాబ్?కు అవసరమైన పరికరాల కొనుగోలుకు కావాల్సిన మొత్తం నిధులను అందజేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతులతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఉంటే ఏ లక్ష్యమైనా సాధించవచ్చన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరి కుటుంబానికి, సమాజానికి గర్వకారణంగా నిలవాలని సూచించారు. విద్యార్థులు తమలోని ప్రతిభను గుర్తించి ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనిఅన్నారు. చాలామంది విద్యార్థులకు సబ్జెక్టులపై అవగాహన ఉన్నప్పటికీ, ఆత్మవిశ్వాసంతో వ్యక్తపరచలేకపోతున్నారని పేర్కొన్నారు. కాన్ఫిడెన్స్?తో చదవడం ఎంతో అవసరమన్నారు. విద్యతో పాటు సామాజిక, నైతిక విలువలను కూడా విద్యార్థులకు నేర్పాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికిఉపాధ్యాయులు నిరంతరం చేయూతనివ్వాలని సూచించారు.అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని మూడు నెలల్లోపు పూర్తి చేసినట్లు, అలాగే డైనింగ్ హాల్ నిర్మాణాన్ని ఒకటి / రెండు నెలల లోపు పూర్తి చేసి అందించాలని పంచాయతీరాజ్ డీఈ దీపక్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్ , సంగారెడ్డి మార్కెట్ చైర్మన్ రామచంద్ర నాయక్, ఆర్?సీఓ రాజేశం, పాఠశాల ప్రిన్సిపల్ ధనరాజ్, పంచాయతీరాజ్ డీఈ దీపక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్ల పంపిణీ కార్యక్రమం.



వట్టిపల్లి సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలం లోని రైతు వేదికలో శుక్రవారం నాడు, ఏవో శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్ల కార్యక్రమం నిర్వహణ జరిగినది. దరఖాస్తు చేసుకున్న రైతులకు సబ్సిడీపై తైవాన్ స్ప్రేయరులు పంపిణీ చేసినారు. ఏవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ! రైతులు ప్రభుత్వం సబ్సిడీపై అందించే పనిముట్లు వినియోగించుకోవాలన్నారు. రైతు గుర్తింపు కార్డు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, పంట తప్పనిసరి ఏఈఓ ల వద్ద నమోదు చేసుకోవాలని లేని ఎడల కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు ఎదురవుతాయి అన్నారు. రబ్బి పంటలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎఒ శ్రీనివాసరెడ్డి తో పాటు ,ఎఇఓ లు, ప్రవీణ్, కళ్యాణ్ వివిధ గ్రామ సర్పంచులు ,మాజీ జెడ్పిటిసి లు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

# గొర్రెకల్ శివారులో ఆర్ అండ్ బి రోడ్డు పరిశుభ్రం




వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్. వట్టిపల్లి మండలంలోని గొర్రెకల్ గ్రామ పరిశుభ్రత లో భాగంగా ఆర్ అండ్ బి రోడ్డు పక్కన గల ముండ్లపొదలు ,పిచ్చి మొక్కలు, గడ్డి ,తొలగించాలని గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామ సర్పంచ్ టి లింగారెడ్డి ముందుకు వచ్చారు. 22- 01 -26, 23 -01 -26 రెండు రోజులపాటు జెసిబి సహాయంతో రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు, గడ్డి, తొలగించుట చేత, అడవి పందులు , చిన్నచిన్న జీవులు రోడ్డు పైకి రాకుండా ,యాక్సిడెంట్లు జరగకుండా నివారించినట్లు అయినది. రోడ్డుపై వెళ్లే వాహనదారులు గ్రామపంచాయతీ తీసుకున్న నిర్ణయాన్ని మెచ్చుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి లింగారెడ్డి తో పాటు వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు పిల్లలకిచ్చే విలువైన సంపద చదువు

## - ప్రతిభ విద్యానికేతన్ ప్రిన్సిపల్ సార శ్రీనివాస్



జిన్నారం మేజర్ న్యూస్:మానవ జీవన గమనంలో అష్టైశ్వర్యాలన్నింటిలో కూడా విద్య మాత్రమే శాశ్వతమైనదని ధర్మశాస్త్రాలు వేదోపనిషత్తులు పురాణేతిహాసాలు, కావ్యాలు విద్య ప్రాశస్త్యాన్ని గొప్పగా వెల్లడిస్తున్నాయని ప్రతిభా విద్యనికేతన్ హై స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రమైన జిన్నారంలోని ప్రతిభ విద్యానికేతన్ హై స్కూల్లో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సరస్వతి మాత పూజా కార్యక్రమం, చిన్నారులకు అక్షరాభ్యాసం భక్తి పూరిత కార్యక్రమాలు నిర్వహించడం పట్ల విద్యార్థి ఉపాధ్యాయ బృందాలను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సార శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలకు ఇచ్చే విలువైన సంపద విద్య ఒక్కటి మాత్రమే అన్నది ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. పండుగలు మన సంస్కృతి సంప్రదాయాలకు గొప్పనైన వారసత్వానికి ప్రతీకలన్నారు. విద్యా ధనం మహా ధనం అన్నది అందరు గుర్తించాలన్నారు. విద్యాదానం గొప్పనైన దానం అన్న ఆర్యక్తి పూరిత జీవన సంస్కృతిలో సమాజం ముందుకు సాగాలని ప్రతిభా విద్యానికేతన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో వసంత పంచమి వేడుకల సందర్భంగా నిర్వహించిన సరస్వతీ మాత పూజా ప్రార్థన కార్యక్రమాలు విశేషంగా అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిన్నారంలో ఓటరు దినోత్సవంపై ప్రతిజ్ఞ



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మున్సిపల్ కార్యాలయంలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కమిషనర్ సిహెచ్.తిరుపతి ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒకరు పొందాలన్నారు. ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ



జహీరాబాద్ మేజర్ న్యూస్ : కోహీర్ మున్సిపల్ పట్టణంలోని రైతు వేదికలో శుక్రవారం 'యంత్రలక్ష్మి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన యంత్ర పరికరాల పంపిణీ కార్యక్రమంలో మహిళా రైతులకు తైవాన్ పంప్స్ పంపిణీ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, తదితర నాయకులతో కలిసి యంత్ర పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ బిక్షపతి, ఏవో నవీన్, మానియార్ పల్లి సర్పంచ్ రాజ్‌కుమార్, షంషీర్అల్లి, షౌకత్అలీ, హన్నాన్జావిద్, సత్తార్, నగేష్ రైతులు తదితరులు ఉన్నారు.

# దొంగలను పట్టించిన సీసీ కెమెరాలు



మునిపల్లి మేజర్ న్యూస్ : ఈ నెల 8,9,10 తేదీలలో మండలంలోని కంకోల్ గ్రామ శివారులో గల వోక్సెన్ యూనివర్సిటవెనుక భాగంలోని వొక్సెన్ స్టోర్ లో ఉన్న 40 సెంట్రింగ్ బాక్సులు, 100 కరెంటు వైరు బాక్సులు, 174 హవేల్స్ కంపెనీకి చెందిన ఫ్యాన్ బాక్సులు గుర్తు తెలియని దొంగలు ఎత్తికెళ్లినారు. ఈ విషయమై వోక్సెన్ స్టోర్ అధికారి బుర్రకాయల శ్రీశైలం ఫిర్యాదు మేరకు మునిపల్లి ఎస రాజేష్ నాయక్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. విచారణలో భాగంగా పోలీసు సిబ్బంది హనీఫ్, మహేశ్, తుకారాం, సంతోష్ లు కంకోల్ టోల్ గేట్ వద్ద నుండి హైదారాబాద్ లోని ఉప్పల్ వరకు సీసీ కెమెరాలను పరిశీలించుకుంటూ వెళ్ళి నేరస్తుల ఆచూకీ తెలుసుకొని దొంగతనం చేసిన దొంగలను పట్టుకున్నారు. నిందితులు హైదారాబాద్ లోని సైదాబాద్ లో గల సింగరేణి కాలనీకి చెందిన కేతావత్ పద్మ ఏ అనిత, రమావత్ జ్యోతి, నేనావత్ విజయ, ముడావత్ లక్ష్మి , నేనవత్ అనిత లు ఆటో డ్రైవర్ నేనావత్ చందర్ కు రోజుకు రూ. 3వేలు చొప్పున మాట్లాడుకొని కంకోల్ వోక్సెన్ యూనివర్సిటీకి వచ్చి అక్కడ సెక్యూరిటి గార్డ్ కు రూ. 20వేల ఇచ్చి అతని సహకారంతో స్టోర్ రూమ్ వెనుక ఇనుప రేకులు తొలగించి స్టోర్ రూమ్ లోనికి ప్రవేశించి అందులో నుండి 40సెంట్రింగ్ బాక్సులు, 174 హవేల్స్ కంపెనీకి చెందిన రాగి వైరు బాక్సులు, 8కాటన్ల ఎలక్ట్రిక్ సీలింగ్ ఫాన్స్ దొంగిలించుకొని వారు తమ వెంట తెచ్చు కున్న అశోక్ లేల్యాండ్ ఆటోలో ఎక్కించుకొని హైదరబాద్ కు తరలించినట్లు విచారణలో తేలిందని పోలీసులు తెలిపారు. ఈ మేరకు దొంగిలించిన చోరీ సొత్తును హైదారాబాద్ లోని ఉప్పల్ లోగల సబావత్ భారతి అనే ఆమె యొక్క స్క్రాప్ షాప్ లో అమ్మినట్లు తెలిపారు. ఆ స్క్రాప్ షాప్ యజమాని సబావత్ భారతి , ఆమె భర్త సబావత్ సత్తయ్య ఇద్దరు కలిసి ఖరీదు చేసిన అట్టి చోరీ సొత్తును హైదరబాద్ లోని భోలక్ పూర్ లో మోహమ్మద్ అబ్దుల్ ఖదీర్ అనే వ్యక్తికి అమ్మగా అతను సబావత్ భారతి, సత్తయ్యలకు 10 లక్షల 70 వేల రూపాయలు ఇచ్చినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు తెలిపారు. సబావత్ భారతి, సత్తయ్యలు అట్టి డబ్బులలో నుండి అనితకి 5,00,000, పద్మకి 1,00,000 /, జ్యోతికి 1,00,00, విజయకి1,00,000,, లక్ష్మికి1,00,00చొప్పున ఇవ్వగా మిగిలిన రూపాయలు 1,70,000లను దొంగ సొత్తు అమ్మిన వారికి పంచి మిగితా డబ్బులు 1,70,000లు వారు ఉంచుకున్నారని పరిశోధనలో తెలిందన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు పెద్దమొత్తంలో దొంగతనం చేసిన నిందితులను రిమాండ్ కు తరలించినట్లు ఎస రాజేష్ నాయక్ తెలిపారు. నిందితులను చాకచాక్యంగా పట్టుకున్న పోలీసును సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్, కొండాపూర్ సీఐ సుమన్ కుమార్, ఎస రాజేష్ నాయక్ అభినందించారు. అనంతరం ప్రశంసా పత్రాలను అందజేశారు.

# జిన్నారం హెచ్ ఎం మృదుల పై సస్పెన్షన్ ఎత్తివేత



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మున్సిపల్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ ఎం మృదుల సస్పెన్షన్ ఎత్తివేస్తూ జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా ఇటీవల వెలిమల లో జరుగుతున్న దక్షిణ స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి పాఠశాల విద్యార్థులను డీసీఎం లో తరలించారని ఆరోపణల నేపథ్యంలో సస్పెండ్ కు గురైంది. ఈ వ్యవహారంపై జిల్లా పిఆర్టియు సంఘం అధ్యక్ష కార్యదర్శులు జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించారు. ఈ మేరకు కలెక్టర్ ఆదేశాలతో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు హెచ్ ఎం మృదుల సస్పెన్షన్ ఆర్డర్ను ఎత్తివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పిఆర్టియు సంఘం నాయకులు జిల్లా కలెక్టర్కు ధన్యవాదాలు తెలిపారు.

# పాలన చేతగాక రాజకీయ కక్ష సాధింపా..?

## – మాజీ ఎస్సి కార్పొరేషన్ చేర్మెన్ వై.నరోత్తం



జహీరాబాద్ మేజర్ న్యూస్ : ఆడలేక వాత గజ్జలన్నట్టు కుంటి సాకులు చెబుతూ ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలు అమలు చేయడం మరచి, మొన్న హరీష్ రావుకు, నేడు కేటీఆర్ కు నోటీస్ లు ఇవ్వడం ప్రభుత్వ డైవర్ట్ పాలిటిక్స్ కు నిదర్శనమని మాజీ ఎస్సీ కార్పొరేషన్ చేర్మెన్ వై నరోత్తం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి దావోస్ పర్యటన, తెలంగాణ రాష్ట్రంలో మాత్రం సీట్ విచారణలు,అక్రమ అరెస్టులని, నాడు పంచాయతీ ఎన్నికల్లో కేటీఆర్ కు నోటీసులు, నేడు మున్సిపాలిటీ ఎన్నికల్లో హరీష్ రావు, కేటీఆర్ కు నోటీసులా.. అని ఆధారాలు లేని కేసులకు, కాలేశ్వరం ప్రాజెక్టు, ఫార్ములా ఈ–రేస్ లో నోటీస్ ఇచ్చారని, మున్సిపాలిటీ ఎన్నికలను కాంగ్రెస్ సర్కార్ డైవర్ట్ చేస్తుందని, పాలన గాలికి వదిలేసి ప్రజల దృష్టిని మళ్లించడానికి చేస్తున్న కక్ష సాధింపు రాజకీయాలు చేస్తున్నారని, సంక్రాంతి పండుగ తరువాత రైతుభరోసా ఊసే లేదని, ఫోన్ ట్యాపింగ్ కేసులో పసలేదని అత్యున్నత న్యాయస్థానాలు తేల్చి చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నీచపు రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర?స్ నేతలకు నోటీసులు ఇవ్వడం హాస్యాస్పదంగా మారిందని, రెండేళ్లుగా దర్యాప్తు బృందం కొండను తవ్వి ఎలుకను కూడ పట్టలేదని దుయ్యబట్టారు. అధికారులు మారుతున్నారే తప్పా..? కానీ ఆధారాలు చూపించడం లేదని, ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నోటీసులు ఇచ్చిన న్యాయపరంగా ఎదుర్కొంటామని, కేటీఆర్ కు సిట్ నోటీసులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని హెచ్చరించారు.

# ఘనంగా వసంత పంచమి





జహీరాబాద్ మేజర్ న్యూస్ : చదువుల తల్లి సరస్వతి దేవి అమ్మవారు అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని సరస్వతి దేవి అమ్మ వారికి పూజలు చేశారు. సరస్వతి నమస్తుభ్యం, వరదే కామరూపిణీ, విద్యారంభం కరిష్యామి సిద్దిర్భవతు మే సదా, పద్మపత్ర విశాలాక్షి పద్మకేసర వర్ణనీ నిత్యం పద్మాలయాం దేవి, సామాజిక పాత్ర సరస్వతి భగవతీ నిశ్శేష బాడ్యాపహా... సరస్వతి దేవి ప్రార్థన చేయాలి..! శుక్రవారం కాకతీయ పాఠశాలలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. పూజ అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ అంకిత మాట్లాడుతూ సకల విద్యా స్వరూపిణి పరాశక్తి, జ్ఞాన ప్రదాయిని శ్రీ సరస్వతి అమ్మవారి కరుణా కటక్షాలు ప్రతి ఒక్కరికి లబించాలని పాఠశాలల ఉపాధ్యాయులు కొరుకున్నారు. జ్ఞాన బిక్షను ప్రసాదించే వేదమాత సరస్వతి దేవి చెడును వదిలేసి... మంచిని గ్రహించే శక్తిని ప్రసాదించాలని భావి భారత పౌరులకు ఎనలేని అందించాలని పాఠశాలలో సరస్వతీ దేవిని వసంత పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగన్, శివకుమార్, అభినయ్, స్వప్న, మేరి, మీనా, పూజ, మంగమ్మ, మమతా, అరుణ, శ్రీవాణి, హేమ, రమ్య విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గిర్మాపూర్ గురుకులంలో కలకలం మిస్సయిన విద్యార్థి దొరికాడు

కొండాపూర్ మేజర్ న్యూస్ : గిర్మాపూర్ గురుకుల హాస్టల్‌లో గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో బయటకు వెళ్లి మిస్ అయిన ఏడవ తరగతి విద్యార్థి ఆశిష్ (13), రాజంపేటకు చెందిన రేణుక కుమారుడు, శుక్రవారం మధ్యాహ్నం సురక్షితంగా లభ్యమయ్యాడు. బాలుడు కనిపించకపోవడంతో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విస్తృతంగా గాలించగా ఫలితం లేకపోవడంతో కొండాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కలెక్టర్‌కు సమాచారం అందించారు. అనంతరం గుంపులుగా ఏర్పడి జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో వెతకగా తారా డిగ్రీ కళాశాల సమీపంలో పతంగి ఎగరవేస్తూ బాలుడు కనిపించాడు. బాలుని కొండాపూర్ పిఎస్‌కు తీసుకెళ్లి సమాచారం అందించి పాఠశాలకు తరలించారు. అనంతరం బాలుని తల్లికి అప్పగించచరు ఆమె ఇంటికి తీసుకెళ్లింది. సోమవారం నుంచి పాఠశాలకు పంపిస్తామని ప్రిన్సిపాల్, క్లాస్ టీచర్ తెలిపారు. బాలుడు సురక్షితంగా లభ్యమవడంతో గురుకుల యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గురుకుల హాస్టల్ వద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు స్థానికులు కోరుతున్నారు.